క్లుప్తంగా

టీడీపీకి గుడ్ బై


వైఎస్సార్‌సీపీలో చేరిన గత్సలవలస గ్రామస్తులు

చీపురుపల్లి: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతు న్నారు. తుప్పు పట్టిన ఈసైకిల్‌ను మరి తిప్పలేం బాబూ అంటూ టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతు న్నారు. అందులో భాగంగానే మండలంలోని గత్సలవలస గ్రామంలో 20 కుటుంబాలు బుధవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పిసిని పొట్టినాయుడు, పిసిని అచ్చంనాయుడు, సోమునాయుడు, రమణ, శివ, మూడడ్ల బంగారి తదితరుల కుటుంబాల సభ్యులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. నాయకులు జమ్ము సునీల్, తదితరులు పాల్గొన్నారు.

షిర్డీలో బాలభవన్ చిన్నారుల నృత్య ప్రదర్శన


నృత్య ప్రదర్శన చేస్తున్న బాలభవన్ విద్యార్థులు

చీపురుపల్లి: మహారాష్ట్రలోని షిర్డీ సాయి దేవస్థానంలో చీపురుపల్లి బాలభవన్‌కు చెందిన చిన్నారులు మంగళవారం రాత్రి కూచిపూడి నృత్యప్రదర్శన చేశారని బాలభవన్ డైరెక్టర్ డాక్టర్ సుంకరి రమేష్ తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ షిర్డీ సాయి దేవస్థానంలో కూచిపూడి నృత్య ప్రదర్శనకు షిర్డీసాయి మందిరం కో–ఆర్డినేటర్ సురేష్ శర్మ నుంచి ఆహ్వానం వచ్చిందన్నారు. బాలభవన్ విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుందని తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈనెల 13న నిర్వహించనున్న పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు దేవుపల్లి గ్రామస్తులను కోరారు. ఎన్నికలనిబంధనలపై దేవుపల్లిలో ప్రజలకు బుధవారం రాత్రి అవగాహన కల్పించారు. అనవసర తగాదాల్లో తలదూర్చి కేసుల్లో ఇరుక్కోవద్దని ఎస్‌ఐ చెప్పారు. ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు.

టీడీపీ మాయ మాటలకు మోసపోవద్దు

- ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స సత్యనారాయణ


వెదుళ్లవలస సభలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యన్నారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి)/మెరకముడిదాం: టీడీపీ నాయకులు చెబుతున్న మాయమాటలు, బూటకపు హామీల ను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గరివిడి మండలంలోని వెదుళ్లవలస, కె.పాలవలస, మెరకముడిదాం మండలంలోని చినబంటుపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి బొత్స మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వందల హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలందరినీ మోసం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అధి కారం కోసం 2014కు మించి అలవికాని హామీలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆయన చెప్పే మాయ మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. పేదలకు మంచి చేయడం చంద్రబాబుకు తెలియదని, దగా చేయడం, వంచిం చడమే ఆయనకు తెలుసన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ అమలు చేశార ని,అన్ని వర్గాలకూ మేలు చేశారని అది నిజమో..కాదో మీరే ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ సీఎం జగన్ ఆదర్శ పాలన సాగించార న్నారు. ప్రతీనెల ఒకటో తేదీన ఉదయాన్నే ఇంటివద్దకే అవ్వాతాతలకు వలంటీర్ల ద్వారా పింఛన్ అందజే శారని, చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనతో తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్ల సేవలను అడ్డుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు వల్ల వృద్ధులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ఆయనకు మానవత్వం లేదని మండిపడ్డారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కాగానే ఇంటి వద్దకే పింఛన్లు అందుతాయని భరోసా ఇచ్చారు. విద్య,వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి జీర్ణించుకోలేక టీడీపీ నాయకులు రకరకాల కుయుక్తులతో ప్రభుత్వంపై ఈ అయిదేళ్లు నిరంతరం బురదజల్లే కార్యక్రమాలను అనేకం చేశారన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి చీపురుపల్లి ఎమ్మెల్యేగా తనని, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

సుజల స్రవంతితో సాగునీరు అందిస్తాం..

చినబంటుపల్లిలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మెరకముడిదాం మండలానికి వచ్చే అయిదేళ్లల్లోగా సుజల స్రవంతి ద్వారా సాగునీటిని తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. మంత్రి బొత్స సత్య నారాయణ ఆధ్వర్యంలో చినబంటుపల్లిలో సచివాలయ, రైతు భరోసా కేంద్రం భవనాలను, సీసీ రోడ్లు, కాలువ లను నిర్మించడంతో పాటు పంచాయతీ పరిధిలోని సింగవరం, పతివాడిపేట గ్రామాలకు తారురోడ్లను నిర్మించామని, అలాగే తాగునీటి సౌకర్యవ కల్పించామని చెప్పారు. గరివిడి మండలంలోని వెదుళ్ల వలస, కె.పాలవలసలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, స్థానిక సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, వైస్ ఎంపీపీ జి.శ్రీరాములనాయుడు, పలు పంచాయతీల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు. అలాగే చినబంటుపల్లిలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, పల్లి కృష్ణమూర్తి, బూర్లె నరేష్‌కుమార్, సింగారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


చినబంటుపల్లి లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కో–ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


రాచగుమడాంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరగనంత సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిందని, సంక్షేమం తో పాటు అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి సీఎంగా వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ డిప్యూటీ కో–ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని రాచగుమడాం, ఎం.గదబవ లస గ్రామాల్లో మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ఇంటింటికీ, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డేనని అన్నారు. రాచగుమడాం గ్రామం నుంచి డి.గదబవలస వరకు, ఎం.గదబవలస నుంచి తెర్లాం జంక్షన్ వరకు తారురోడ్లు నిర్మించా మని చెప్పారు. మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో ఎం.గదబ వలసను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎవరి వల్ల మంచి జరిగిందన్నది ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స సత్యనారాయణను, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నాయకులు ఎస్.వి. రమణరాజు, బూర్లె నరేష్‌కుమార్, టి.హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి


ధర్మవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ మేలు చేశామని, ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు ప్రజలను కోరారు. మండలంలోని కొట్టాం, ధర్మవరం గ్రామాల్లో బుధవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ఈ అయిదేళ్లు సుపరిపాలన సాగించారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ రాజధాని కావాలన్నా, ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోవాలన్నా, సుజల స్రవంతి పూర్తయి ప్రతీ ఎకరానికి సాగునీరు అందాలన్నా,పేదోడి ఇల్లు ప చ్చగా ఉండాలన్నా,ప్రతి ఇంటికీ కుళాయి కావాలన్నా, మీ పిల్లలు చదవాలన్నా, ఉద్యోగం రావాలన్నా జగన్ నాయకత్వమే మనకున్న మార్గమని అన్నారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని కోరారు. ధర్మవరం సర్పంచ్ గాలి సన్యాసయ్య, ఎంపీటీసీ డి.కనకమహాలక్ష్మి, నాయకులు అల్లు సుధీర్, జి.పైడితల్లి, అల్లు మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

ప్రచార పర్వం


గుర్ల: గూడేం సభలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న బొత్స సందీప్


బొండపల్లి:రోళ్లవాకలో మాట్లాడుతున్న బొత్స సాయిగురునాయుడు


చీపురుపల్లి:మెట్టపల్లిలో ప్రచారం చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ కోడలు పూజిత

ఎన్నికలకు నాలుగురోజులే సమయం ఉండడంతో గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల తరఫున వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం ఇంటింటా, ఉపాధి పనుల వద్ద ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

– సాక్షి నెట్‌వర్క్


గజపతినగరం: పురిటిపెంట రైల్వే న్యూకాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు


దత్తిరాజేరు: కోమటిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు


గుర్ల: బెల్లానపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న కె.వి.సూర్యనారాయణరాజు


వేపాడ: భోజంకివానిపాలెంలో ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు

